క్లుప్తంగా

యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు



రైతులకు విత్తన కిట్లను పంపిణీ చేస్తున్న శాస్త్రవేత్తలు

కోవెలకుంట్ల: ఖరీఫ్ సీజన్‌లో సాగు చేసే వివిధ పంటల్లో యాజమాన్య పద్ధతులు పాటించి అధిక దిగుబడులు సాధించాలని జిల్లా ఏరువాక కేంద్ర శాస్త్రవేత్తలు రామకృష్ణరావు, ప్రసాద్‌బాబు రైతులకు సూచించారు. శనివారం మండలంలోని కలుగొట్ల రైతు భరోసా కేంద్రంలో రైతులకు కంది, వరి, మినుము విత్తన కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విత్తనం వేసినప్పటి నుంచి పంట చేతికందే వరకు చేపట్టాల్సిన సస్యరక్షణపై శాస్త్రవేత్తలు, వ్యవసాయశాఖ అధికారుల సూచనలు పాటించాలన్నారు .

కాలనీల అభివృద్ధికి చర్యలు



కాలనీ శివారు ప్రాంతాన్ని పరిశీలిస్తున్న నగర పంచాయతీ చైర్మన్, కమిషనర్

బేతంచెర్ల: పట్టణంలోని కాలనీలకు మౌలిక వసతులు కల్పిస్తామని, దశలవారీగా అభివృద్ధి చేస్తామని నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి తెలిపారు. శనివారం పట్టణంలోని సంజీవనగర్, జంగాల పేట కాలనీల్లో రూ. 45 లక్షలతో పూర్తైన డ్రైనేజీ కాల్వ నిర్మాణ పనులను కమిషనర్ రమేష్ బాబు, నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి పరిశీలించారు. అలాగే గట్ల నరసింహస్వామి, బ్రహ్మం స్వామి ఏరియాల్లో నూతనంగా సీసీ రోడ్లు, డ్రైనేజీ కాల్వలు, విద్యుత్ స్తంభాల ఏర్పాటుపై కాలనీవాసులతో చర్చించారు. కార్యక్రమంలో ఇంజినీరింగ్ అసిస్టెంట్ గోపాలు, హౌసింగ్ ఏఈ శేఖర్ బాబు పాల్గొన్నారు.

వైఎస్సార్ బీమా తక్షణ సాయం అందజేత

బేతంచెర్ల: పట్టణంలోని సంజీవనగర్ కాలనీకి చెందిన మసి పుల్లయ్య(31) అనారోగ్యంతో మరణించాడు. మృతుని భార్య సునీతకు వైఎస్సార్ బీమా తక్షణ సాయం రూ. 10 వేలను పంచాయతీ కార్యదర్శి రేణుక ఆధ్వర్యంలో నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి, కమిషనర్ రమేబాబు అందజేశారు. కార్యక్రమంలో కాలనీ వైఎస్సార్ సీపీ నాయకులు మల్లికార్జున, రామనాయుడు, తిరుమలేశ్వర్‌రెడ్డి, నిరంజన్, సాయి కిరణ్, మధు, ఆనంద్, వలంటీర్ అరుణ పాల్గొన్నారు.

నిజాయితీ చాటుకున్న కండక్టర్

కోవెలకుంట్ల: స్థానిక ఆర్టీసీ డిపోలో కండక్టర్‌గా పనిచేస్తున్న దానం నిజాయితీ చాటుకున్నాడు. శుక్రవారం రాత్రి కోవెలకుంట్ల నుంచి కర్నూలుకు ఎక్స్‌ప్రెస్ బస్సు బయలుదేరింది. సుభాషిణి అనే మహిళ బనగానపల్లెలో దిగిపోయింది. మార్గమధ్యలో సీటులో బ్యాగ్‌ను గమనించిన కండక్టర్ శనివారం డిపో మేనేజర్‌కు అందజేశాడు. బ్యాగ్‌లో సెల్‌ఫోన్, రూ. 2,800 నగదు, ఏటీఎం కార్డు ఉన్నాయి. ఫోన్ నంబర్ ఆధారంగా ప్రయాణికురాలికి సమాచారం చేరవేసి హ్యాండ్‌బ్యాగ్‌ను అందజేశారు.

ఉపాధి పనులు ప్రజలకు ఉపయోగపడాలి

బనగానపల్లెరూరల్: ఉపాధి హామీ పథకం కింద చేపట్టే పనులు ప్రజలకు ఉపయోగకరంగా ఉండే లా చేపట్టాలని డోన్ క్లస్టర్ డ్వామా ఏపీడీ శ్రీవిద్యా పేర్కొన్నారు. మండలంలోని నందవరం, వెంకటాపురం గ్రామాల్లో జరుగుతున్న ఉపా ధి పనులను శనివారం ఏపీడీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అడిగిన ప్రతి ఒక్కరికీ పనులను సొంత గ్రామాల్లో కల్పించాలని, కూలీల హాజరును ఈఎంఎంఎస్ ద్వారానే వేయాలన్నారు.

అందరి సహకారంతో చైర్మన్‌గా ఎంపిక

డోన్ : అందరి సహకారంతో తాను ఏపీ రాష్ట్ర పాస్టర్స్ ఫెలోషిప్ రాయలసీమ జోనల్ చైర్మన్‌గా ఎంపికయ్యానని డా. బందెల రాజు తెలిపారు. స్థానిక మార్కెట్ యార్డ్ ఎదురుగా ఉన్న సమైఖ్య క్రిష్టియన్ కమ్యునిటీ హాల్‌లో శనివారం డోన్ మండల పాస్టర్స్ అసోసియేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యేందుకు సహకరించిన బిషప్ డానియల్ పాల్, మేడిద జాన్సన్, డీపీఎస్ కుమార్ ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ నెల 22వ తేదీన రాజమహేంద్రవరంలో డా.ప్రతాప్ సింహ కొమనాపల్లి అధ్యక్షతన జరిగిన సమావేశంలో తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని గుర్తు చేశారు.

వడ్డీ రహిత రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

బనగానపల్లెరూరల్: ఖిద్మత్ సొసైటీ ద్వారా చిరువ్యాపారులకు అందిస్తున్న వడ్డీ రహిత రుణాలను సద్వినియోగం చేసుకోవాలని ఖిద్మత్ సొసైటీ బ్రాంచ్ మేనేజింగ్ కమిటీ అధ్యక్షుడు ఇర్ఫాన్ ఆంజాద్‌ఖాన్ తెలిపారు. శనివారం స్థానిక ఖిద్మత్ సొసైటీ ద్వారా చిరు వ్యాపారులకు అందించిన రుణాలు కోటి దాటిన సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ మున్నాకు సొసైటీ తరుపున అభినందించారు. ఈ సందర్భంగా ఇర్ఫాన్ ఆంజాద్‌ఖాన్ మాట్లాడుతూ సొసైటీ ఏర్పాటు చేసిన కొద్ది కాలంలోనే చిరు వ్యాపారులకు రూ.1.10 కోట్ల వడ్డీరహిత రుణాలను అందించామన్నారు. కార్యక్రమంలో అకౌంటెంట్ ఖాసీం, బ్రాంచ్ కమిటీ సభ్యులు గౌస్, నిజాం, షబ్బీర్, కరిముల్లా, సికిందర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భవనాలు కళకళ!

- రూ. 1.43 కోట్లతో లక్షలతో నిర్మించిన నూతన భవనాలు ముస్తాబు
- 40 లక్షలతో సీసీ రోడ్లు, రూ.35 లక్షలతో క్లోజింగ్ డ్రైనేజీ నిర్మాణం పూర్తి
- 28న ప్రారంభోత్సవం.. హాజరు కానున్న ప్రజాప్రతినిధులు
- భారీ సభకు ఏర్పాటు సర్వం సిద్ధం చేస్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు



రూ.61లక్షలతో ఒకే చోట నిర్మించిన గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం

కొలిమిగుండ్ల: మండల కేంద్రం కొలిమిగుండ్ల ఏళ్ల తరబడి అభివృద్ధికి నోచుకోలేదు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో అభివృద్ధి బాట పట్టింది. ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి ప్రత్యేక చొరువతో అభివృద్ధి పరుగుతు పెడుతుంది. ప్రత్యేకించి నూతనంగా నిర్మించిన కొత్త ప్రభుత్వం కార్యాలయాల భవనాలతో కొలిమిగుండ్లకు కొత్తశోభ సంతరించుకుంది. రూ.80 లక్షలతో రెండు గ్రామ సచివాలయాలు, రూ.42 లక్షలతో రెండు ఆర్బీకేలు, రూ.21 లక్షలతో విలేజ్ హెల్త్ క్లీనిక్ భవనాలు నిర్మించారు. 28న ప్రారంభోత్సవానికి కొత్తభవనాలు సిద్ధం అయ్యాయి. ఈ సందర్భంగా భారీ బహిరంగ సభ నిర్వహించేందుకు వైఎస్సార్‌సీపీ శ్రేణులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఎమ్మెల్యే, జెడ్పీ చైర్మన్‌తోపాటు ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్సీ, వైఎస్సార్‌సీపీ జిల్లా కో–ఆర్డినేటర్ రామసుబ్బారెడ్డి కార్యక్రమానికి హాజరవుతున్నట్లు సమాచారం. అదేవిధంగా 40 లక్షలతో సీసీ రోడ్లు, రూ.35 లక్షలతో చేపట్టిన నాయినపల్లె రోడ్డు నుంచి బ్రిడ్జి వరకు ప్రధాన రహదారి పక్కనే 525 మీటర్ల మేర క్లోజింగ్ డ్రైనేజీ పూర్తయింది. వీటిని కూడా ప్రజాప్రతినిధులు ప్రారంభించనున్నారు. ప్రారంభోత్సవం అనంతరం నిర్వహించనున్న భారీ బహిరంగ సభకులు పార్టీ శ్రేణులు, అభిమానులు తరలిరావాలని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు అంబటి గుర్విరెడ్డి పిలుపునిచ్చారు.

27న ఆర్బీకే, అంగన్‌వాడీ భవనాల ప్రారంభోత్సవం



ప్రారంభానికి సిద్ధంగా ఉన్న రైతు భరోసా కేంద్రం

కొలిమిగుండ్ల: మండల పరిధిలోని పెద్ద వెంతుర్లలో ప్రభుత్వ భవనాలు ప్రారంభానికి ముస్తాబవుతున్నాయి. ఈనెల 27న ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మారుమూల గ్రామాల్లో సైతం ప్రభుత్వ భవనాల నిర్మాణాలు జరుగుతున్నాయి. గ్రామంలో రూ.21.80 లక్షలతో రైతు భరోసా కేంద్రం, రూ.14.70 లక్షలతో అంగన్‌వాడీ కేంద్రం భవనాన్ని నిర్మించారు. ఈభవనాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి హాజరు కానున్నారు.

రేపటి నుంచి గడప గడపకు మన ప్రభుత్వం

కొలిమిగుండ్ల: కమ్మవారిపల్లె గ్రామ సచివాలయం పరిధిలో 26,27 తేదీల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు అంబటి గుర్విరెడ్డి తెలిపారు. 26న ఉదయం 8గంటల నుంచి సాయంత్రం వరకు కోటపాడులో, 27న కమ్మవారిపల్లె, లక్ష్మంపల్లె, పెద్దవెంతుర్ల గ్రామాల్లో ఈ కార్యక్రమం ఉంటుందన్నారు. ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి కార్యక్రమానికి హాజరై ప్రభుత్వ పాలన తీరును వివరించడంతోపాటు ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కార చర్యలు చేపడుతారని వివరించారు.

నేడు రోటరీక్లబ్ కార్యవర్గం ఎన్నిక

డోన్ : రోటరీక్లబ్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకోనున్నట్లు క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు దశరథ రామిరెడ్డి, మల్లారెడ్డి తెలిపారు. 2023–24 సంవత్సరానికి తమ స్థానంలో క్లబ్‌కు నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా లక్ష్మిరెడ్డి, ఆర్‌బీ నాయక్‌లను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకుంటారన్నారు. స్థానిక అయ్యప్ప స్వామి గుడి వద్ద ఉన్న క్లబ్ భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ భరత్ షా, మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్, క్లబ్ వ్యవస్థాపకుడు రాజా విజయ్‌కుమార్ హాజరవుతారన్నారు.

యాజమాన్య పద్ధతులతో నాణ్యమైన దిగుబడులు



- ప్రిన్స్‌పల్ సెక్రెటరీ సునిత

కార్యక్రమంలో మాట్లాడుతున్న సునిత

డోన్ టౌన్: ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకొని యజమాన్య పద్ధతులు పాటిస్తే నాణ్యమైన దిగుబడులు సాధిస్తారని చేనేత, జౌళి మరియు వాణిజ్య శాఖల ప్రిన్స్‌పల్ సెక్రెటరీ సునిత తెలిపారు. పట్టణంలోని వెంకటాచలం ఫంక్షన్ హాల్‌లో శనివారం నంద్యాల, కర్నూలు, అనంతపురం, కడప జిల్లాల పత్తి రైతులకు సాగ మెలకువలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పత్తి సాగు రైతులు విత్తనం ఎంపిక, భూమి సాంద్రత, వాతావరణ పరిస్థితులను అధ్యయనం చేసుకుని అందుకు అనుగుణంగా వ్యవహరించాలని సూచించారు. యాజమాన్య పద్ధతులు పాటిస్తే తక్కువ పెట్టబడితో అధిక దిగుబడులు సాధించుకోవచ్చన్నారు. పత్తి రైతులకు ప్రభుత్వం అందిస్తున్న పోత్సాహాలకాలను అందిపుచ్చుకోవాలన్నారు. రైతులు పండించే పత్తి ఎగుమతులకు పనికి వచ్చే నాణ్యమైన దిగుబడులను సాధించాలని సూచించారు. ఎగుమతుల కోసం, నిల్వ ఉంచుకోవడానికి అవసరమైన గోనే సంచులు, బట్టలు సబ్సిడీపై అందిస్తున్నామని గుర్తు చేశారు. అనంతరం పలువురు శాస్త్రవేత్తలు, పారిశ్రామిక వేత్తలు, ఔత్సాహికులు ప్రసంగించారు. ప్రాంతాల వారీగా కమిటీలు ఏర్పాటు చేసి సాగులో మెలకువలు, యజమాన్య పద్ధతులపై శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ల్యామ్ ప్రిన్స్‌పల్ సైంటిస్టిట్ సుధారాణి, నంద్యాల వ్యవసాయ ప్రాంతీయ అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ సెంటర్ వెంకటేశ్వర్లు, మాడ్రస్ అర్చిటెక్ మురళి, జాతీయ వన్య ప్రాణుల నిధి సభ్యుడు హర్ష శంకర్, అగ్రికల్చర్ డీడీఏ బాలునాయక్, నంద్యాల, కర్నూలు వ్యవసాయశాఖ అధికారులు మోహనన్‌రావు, వరలక్ష్మీ,డోన్ ఆర్డీఓ వెంకటరెడ్డి, ఏడీ ఆశోక్‌వర్ధన్‌రెడ్డి, కర్నూలు హ్యాండ్ లూమ్స్ ఏడీ హరికృష్ణ, చేనేత అభివృద్ధి అధికారి నరసింహారెడ్డి, ఏఓ అబ్దుల్ షఫి పాల్గొన్నారు.

జగనన్న సురక్షను విజయవంతం చేయండి



సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ నరేంద్రనాథ్ రెడ్డి

బేతంచెర్ల: అర్హత కల్గిన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల అందించేందుకు చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తహసీల్దార్ నరేంద్రనాథ్ రెడ్డి , నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి తెలిపారు. శనివారం పట్టణంలోని 2వ సచివాలయంలో కమిషనర్ రమేష్ బాబు ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమంపై సచివాలయ సిబ్బంది, వలంటీర్లతో సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు బాధ్యతగా పని చేసి జగనన్న సురక్షలో సూచించిన అంశాల పరిధిలోని లబ్ధిదారులకు న్యాయం చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ సభ్యులు మూర్తుజావలీ, వైఎస్సార్‌సీపీ నాయకులు బాబుల్ రెడ్డి, దస్తగిరి, సలీమ్, తిరుమలేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పరిశుభ్రతపై అవగాహన కల్పించాలి



సమావేశంలో మాట్లాడుతున్న సప్తశైల రాజేష్

డోన్ : స్వచ్ఛ డోన్‌గా తీర్చిదిద్దే బాధ్యతను ప్రతిజ్ఞ క్యరూ స్వీకరించాలని, పరిసరాల శుభ్రతపై ప్రజలను చైతన్య పరచాలని మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ తెలిపారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం భవనంలో వాటర్ ఆర్గ్ – ఏపీ మాస్ ఆధ్వర్యంలో నీరు, పారిశుధ్యం, పరిశుభ్రత అంశాలపై పొదుపు మహిళలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ స్వచ్ఛమైన నీరు తాగడం, సక్రమంగా మరుగుదొడ్లను వినియోగించడం, చేతులను క్రమం తప్పకుండా శుభ్రం చేసుకోవడం మూలంగా అనారోగ్యాలు మన దరికి చేరవన్నారు. వ్యక్తిగతంతోపాటు పరిసరాల శుభ్రత పాటించాలా ప్రజలను చైతన్య పరచాలని పొదుపు మహిళలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ వెంకట్రామిరెడ్డి, సీఈఓలు, ఆర్‌పీలు, టీఎల్ఎఫ్‌లు పాల్గొన్నారు.

ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు



క్రిమిసంహారక మందును పరిశీలిస్తున్న ఏఓ

అవుకు: ఎరువులు, క్రిమిసంహారక మందులను అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవని ఏఓ అబ్దుల్ హక్ హెచ్చరించారు. మండల కేంద్రం అవుకులోని భవానీ ఎరువుల దుకాణాన్ని శనివారం ఏఓ తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. రైతుల నుంచి ఫిర్యాదులు అందితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం గుండ్లశింగవరంలోని రైతు భరోసా కేంద్రాన్ని తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. పంట సాగుదారు హక్కు పత్రాలు రైతులకు ఉపయోగపడేలా చూడాలని సిబ్బందికి సూచించారు.

టీడీపీ వీడీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిక



ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన ఆకుమళ్ల గ్రామస్తులు

బనగానపల్లెరూరల్: సంజామల మండలం ఆకుమళ్ల గ్రామం టీడీపీకి చెందిన 20 కుటుంబాలు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. శనివారం స్థానిక ఎమ్మెల్యే స్వగృహంలో జరిగిన ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీలో చేరిన వారిలో ఆకుమళ్ల గ్రామానికి చెందిన బోయకంబగిరిస్వామి, బోయ రామాంజనేయులు, బోయరవీంద్ర, బోయ షెక్షావలి, బోయ మార్షావలి, బోయ దోసకాయల సుబ్బయ్య, బోయ దోసకాలయ నాగరాజు, బోయ రమేష్, షేక్‌రఫీ, మద్రి పురుషోత్తం, బిరుసంటి ఓబులేసు, నూలి కొండయ్య, నూలీటేకు ఆనంద, గోసుల ఓబులేసు, శ్రీరాముల నాగరాజు, శ్రీరాముల రవి తదితరులకు ఎమ్మెల్యే కాటసాని పార్టీ కండువేసి సాధరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలనలో పార్టీలు, కుల మతాలకు అతీతంగా సంక్షేమ పథకాల లబ్ధిచేకూరడం జరుగుతుందన్నారు. దీంతో ఎంతో మంది వైఎస్సార్‌సీపీ పట్ల ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. మళ్లీ సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గెలిపించుకునేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆకుమళ్ల గ్రామానికి చెందిన ఎంపీటీసీ సభ్యులు గౌరుగారి కిరణ్‌కుమార్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ సూర్యనారాయణరెడ్డి, గ్రామ వైఎస్సార్‌సీపీ నాయకులు గౌరుగారి వెంకటేశ్వరరెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, శీలారెడ్డి, రమణారెడ్డి, మహేశ్వరరెడ్డి, కిరణ్, బత్తుల సుబ్బారెడ్డి, బోయశ్రీనివాసులు, సుంకన్న, రాజన్న, కుళ్లాయప్ప, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికీ సంక్షేమ ఫలాలు

- అర్హతే ప్రామాణికంగా పథకాల వర్తింపు
- ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



సంక్షేమ పథకాల బుక్‌లెట్‌లను బ్ధిదారులకు అందజేస్తున్న ఎమ్మెల్యే కాటసాని

సంజామల: ప్రతి కుటుంబానికీ సంక్షేమ ఫలాలు అందుతున్నాయని, రాష్ట్రాభివృద్ధి సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డితోనే సాధ్యమని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తెలిపారు. పార్టీలు, కులమతాలు, వర్గాలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా పేదల ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వ పథకాలు వర్తింపజేస్తున్నామన్నారు. మండల పరిధిలోని నొస్సం గ్రామంలో రెండవ రోజు శనివారం ఎమ్మెల్యే కాటసాని గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు. మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ మలికిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి, కర్నూలు కేడీసీసీ బ్యాంకు డైరెక్టర్ గుండం సూర్య ప్రకాష్ రెడ్డి, జిల్లా ప్రచార కార్యదర్శి సిద్ధం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, నాయకులు మక్కిరెడ్డి రఘురాం రెడ్డి, మల్కిరెడ్డి రామకృష్ణారెడ్డి, మల్కిరెడ్డి శివరామిరెడ్డి, సర్పంచ్ సాంబయ్య, ఎంపీడీఓ నాగ కుమార్, ఏఓ సుధాకర్ రెడ్డి, ఏపీఎం శేఖర్ తదితరులతో కలిసి గ్రామంలో ఎమ్మెల్యే విస్తృతంగా పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు తీరును వివారించారు. అదేవిధంగా ప్రజలతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయా కుటుంబాలకు ప్రభుత్వం నుంచి వర్తించిన సంక్షేమ పథకాల వివరాల బుక్‌లెట్‌లను లబ్ధిదారులకు అందజేశారు. బుక్‌లెట్‌లోని వివరాల మేరకు సంక్షేమ పథకాలు వర్తించాయా లేదా అని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. అర్హత ఉండి కూడా ఇంకా సంక్షేమ పథకాలు వర్తించకుంటే చెప్పాలని, న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. అర్హులైన ప్రతిఒక్కరికీ సంక్షేమ పథకాల వర్తించాలన్నదే ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జగనన్నకు చెబుదాం.. జగనన్న సురక్ష కార్యక్రమాలు చేపట్టారని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ చిన్నబాబు, వైఎస్సార్‌సీపీ నాయకులు అన్నెం శివరామిరెడ్డి, అనిపి నాగిరెడ్డి, సంతోష్,పెద్ద బాబు, బైరెడ్డి భాస్కర్ రెడ్డి,దారెడ్డి సుధాకర్ రెడ్డి కప్పెట వెంకటేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సొంతింటి కలను సాకారం చేసుకోండి

స్వగృహం లేదనే మాటే వినపడ కూడదని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదలందరికీ ఇంటి పట్టాతోపాటు గృహాన్ని మంజూరు చేశారని, త్వరగా నిర్మించుకుని సొంతింటి కలను సాకారం చేసుకోవాని ఎమ్మెల్యే కాటసాని పిలుపునిచ్చారు. నొస్సంలో విస్తృతంగా పర్యటించిన సందర్భంగా జగనన్న కాలనీలో 1.5 సెంట్లలో నిర్మించుకున్న లక్ష్మీదేవి ఇంటిని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల సొంతింటి కల నెరవేర్చేందుకు సీఎం జగనన్న కాలనీల పేరట ఊళ్లనే నిర్మిస్తున్నారని గుర్తు చేశారు. ప్రభుత్వం కల్పిస్తున్న ప్రోత్సాహాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

రైతులకు అండగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం

- రూ.1.65 కోట్ల వ్యవసాయ పరికరాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే కాటసాని



రైతులకు వ్యవసాయ పరికరాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

బనగానపల్లె: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అత్యధిక ప్రాధాన్యతనిస్తుందని, విత్తు నుంచి దిగుబడులు అమ్ముకునేంత వరకు రైతులకు అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి గుర్తు చేశారు. పట్టణంలోని ఎమ్మెల్యే స్వగృహం వద్ద శనివారం సంజామల మండలంలోని ఆకుమళ్ల వాటర్ షెడ్డు పరిధిలోని 328 మంది రైతులకు సబ్సిడీపై మంజూరైన రూ.1.65 కోట్ల వ్యవసాయ పనిముట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాటసాని మాట్లాడుతూ ప్రధాన మంత్రి కృషి యోజన సంస్థ(పీఎంకేఎస్‌వై) పథకం ద్వారా వ్యవసాయ పరికరాలు పంపిణీ చేస్తున్నామని, రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సంజామల వాటర్ షెడ్ పరిధిలో రైతులకు 24 ట్రాక్టర్లు, వ్యవసాయ పని ముట్లు, బ్యాటరీ స్ప్రేయర్లు రెండు, అయిల్ ఇంజిన్లు 168, స్ప్రింక్లర్లు 20, తైవాన్ స్ప్రేయర్లు 65, టార్పాలిన్లు 90, పైపులు 1485, మంజూరు అయ్యాయని వివరించారు. ఎస్సీ, ఎస్టీ 90శాతం, ఇతరులకు 80 శాతం సబ్సిడీపై అందజేశామని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్ఆర్‌జీఎస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ముక్కమల్ల పుల్లారెడ్డి, వాటర్‌షెడ్ ఏపీడీ సలీంబాషా, పీఓ విజేత, టీఏ బ్రహ్మానందరెడ్డి, జేఈ రమణ, వాటర్ షెడ్ చైర్మన్లు వెంకటేశ్వరరెడ్డి, శ్రీరామిరెడ్డి, సూర్యనారాయణరెడ్డి, తులసిరెడ్డి, రవిప్రకాష్‌రెడ్డి, సరస్వతి, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

క్రైం కార్నర్

యువకుడు ఆత్మహత్య

అవుకు: మండల పరిధిలోని జూనుంతల గ్రామానికి చెందిన యువకుడు సిరోళ్ల వెంకట శీను(25) శనివారం ఆత్మహత్య చేసుకున్నాడు. వివరాలిలా ఉన్నాయి. యువకుడు శీను అవుకు ఎస్బీఐలో మినీనెట్ బ్యాంకింగ్‌లో జాబ్ చేస్తున్నాడు. అవివాహితుడైన శీను కొన్నాళ్లుగా కడుపు నొప్పితో బాధపడుతుండేవాడు. వైద్యం చేయించుకున్నా నయం కావడం లేదు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉయ్యాల కొక్కానికి ఉరి వేసుకున్నాడు. కొద్దిసేపటి తర్వాత కుటుంబ సభ్యులు గమనించి చికిత్స కోసం అవుకు ప్రభుత్వ వైద్యశాలకు తీసుకెళ్లారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుడి తండ్రి వెంకటేశ్వర్లు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

బాలిక మిస్సింగ్ కేసు నమోదు

బేతంచెర్ల: మండల పరిధిలోని కొలుములపల్లె గ్రామానికి చెందిన సుంకులమ్మ కుమార్తె పల్లవి శుక్రవారం ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. బంధువులు, ఆయా ప్రాంతాల్లో ఆచూకి కోసం వెతికినా తెలియలేదు. తల్లి ఫిర్యాదు మేరకు బాలిక మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ చంద్రశేరప్ప తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

బేతంచెర్ల: మండల పరిధిలోని ఆర్ కొత్తపల్లె–డోన్ మండలం మాల్కాపురం గ్రామాల మధ్య ఎదురెదురుగా ద్విచక్రవాహనాలు ఢీ కొన్న సంఘటనలో ముగ్గురికి గాయాలయ్యాయి. డోన్ పట్టణానికి చెందిన సాగర్, ప్రవీణ్ కుమార్ బైక్‌పై బేతంచెర్ల వైపు వస్తుండగా, వెల్దుర్తి మండలం శ్రీరంగాపురం గ్రామానికి చెందిన మహేష్ ద్విచక్రవాహనంపై డోన్‌కు వెళ్తున్నాడు. బైకులు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ముగ్గురిని చికిత్స నిమిత్తం డోన్ ప్రభుత్వ ఆతసుపత్రికి తరలించారు.

భూసార పరీక్షలు తప్పనిసరి

బనగానపల్లెరూరల్: రైతులు తప్పనిసరిగా భూసార పరీక్షలు చేయించుకోవాలని ఏఓ సుబ్బారెడ్డి సూచించారు. శనివారం మండలంలోని నందవరంలోని నారాయణరెడ్డి పొలంలో భూసార పరీక్ష కోసం మట్టి నమూనాలను సేకరించారు. రైతుభరోసా కేంద్రం -1.2లను సందర్శించారు. ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి రైతు భరోసా కేంద్రం పరిధిలో 25 మట్టి నమూనాలను సేకరించి, భూసార పరీక్షలు చేయడం జరుగుతుందన్నారు. ఫలితాలను బట్టి రైతులు తమ పంట పొలాలను సాగు చేయు విధంగా చర్యలు తీసుకొనున్నట్లు తెలిపారు. అలాగే గ్రామంలోని వ్యవసాయ పరపతి సంఘాన్ని తనిఖీ చేశారు. ఎరువుల స్టాక్ రిజిస్టర్స్ పరిశీలించి, రైతులకు ఇబ్బందులు లేకుండా ఎరువుల పంపిణీ చేయాలని సిబ్బందికి ఏఓ సూచించారు.

పేదల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం



సంక్షేమ పథకాల బుక్‌లెట్‌లను లబ్ధిదారులకు అందజేస్తున్న ఎంపీపీ బుగ్గన

బేతంచెర్ల: పేదల ఆర్థికాభివృద్ధే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ లక్ష్యమని, ఆ దిశగా సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి తెలిపారు. మండలంలోని ఎం.పేండేకల్లు గ్రామ పంచాయతీలోని మద్రికుంట, వెంకటగిరి గ్రామాల్లో శనివారం ఎంపీపీ గడప గడప కు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీడీఓ వెంగన్న, సర్పంచ్ ముచ్చు రామక్క, ఎంపీటీసీ మహేశ్వరమ్మ, పంచాయతీ కార్యదర్శి నాగప్రసాద్ సచివాలయ సిబ్బందితో కలిసి ఎంపీపీ విస్తృతంగా పర్యటించారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, అభివృద్ధిని వివరించారు. ఆయా కుటుంబాలకు ప్రభుత్వం నుంచి వర్తించిన సంక్షేమ పథకాల బుక్‌లెట్‌లను లబ్ధిదారులకు ఎంపీపీ అందజేశారు. సీసీ రోడ్లు, ఇంటి పట్టాలు తదితర సమస్యలను ప్రజలు ఎంపీపీ దృష్టికి తీసుకెళ్లగా పరిష్కార చర్యలు చేపడుతామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రజా సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించడమే లక్ష్యంగా గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజల వద్దకే పాలన సాగించేందుకు మరోమారు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వాదించాలని ఈ సందర్భంగా ఎంపీపీ ప్రజలను కోరారు. కార్యక్రమంలో ఆర్ డబ్ల్యూఎస్, పంచాయతీ రాజ్ ఇంజినీర్లు గణేష్, రాజశేఖర్ రెడ్డి, వాల్మీకి ఫెడరేషన్ రాష్ట్ర డైరెక్టర్ మురళీకృష్ణ, సింగిల్ విండో అధ్యక్షులు నారాయణ, వైఎస్సార్‌సీపీ నాయకులు మురళీధర్‌రెడ్డి, బాలస్వామి, రామేశ్వర్‌రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, ఎర్రమల, తిమ్మయ్య, నాగరాజు, ఆర్వేటి శేఖరయ్య, నాగేశ్వరరావు, తిరుమలేశ్వర్‌రెడ్డి, ఎద్దులన్న, రామనాయుడు, గోరుమానుకొండ సర్పంచ్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పండుగలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ

డోన్ టౌన్ : త్యాగానికి ప్రతీకగా ముస్లింలు జరుపుకునే బక్రీద్ పండుగను ఇతరులకు ఇబ్బందులు లేకుండా ప్రశాంతంగా జరుపుకోవాలని డీఎస్పీ శ్రీనివాసరెడ్డి సూచించారు. స్థానిక రోడ్లు భవనాల శాఖ అతిథి గృహంలో శనివారం సాయిత్రం శాంతి కమిటీ సభ్యులతో నిర్వహించిన సమావేశంలో డీఎస్పీ మాట్లాడారు. సర్వమతాలకు నిలయమైన అటువంటి దేశంలో అన్ని మతాల సంప్రదాయాలు, ఆచారాలను గౌరవిస్తు స్నేహ భావవంతో మెలగాలని సూచించారు. బక్రీద్ పండుగ రోజు ఖుర్బానీ పేరుతో ఆవులను వధించరాదని, చట్టరీత్యా ఇది నేరం అన్నారు. ముస్లిం పెద్దలు ఇలాంటి చర్యలు జరుగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా చట్టాలకు విరుద్ధంగా ఎవ్వరైనా వ్యవహరిస్తే పోలీసుల దృష్టికి తీసుకరావాలే తప్పా అనవసర జోక్యం తగదని, వారు కూడా శిక్షార్హులే అని హెచ్చరించారు. కార్యక్రమంలో సీఐ పెనుగొండ శేషయ్య, మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్, ఎంపీపీ రేగటి రాజశేఖర్‌రెడ్డి, ఏఎస్ఐ గోపాల్, శాంతి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

క్రీడలతో విద్యార్థుల్లో పోటీతత్వం

ప్యాపిలి: క్రీడల ద్వారా విద్యార్థుల్లో పోటీతత్వం అలవరుతుందని ఏనుగుమర్రి ఉన్నత పాఠశాల హెచ్‌ఎం వెంకటేశ్వర్లు అన్నారు. స్థానిక పాఠశాలకు చెందిన విద్యార్థులు ఇటీవల కర్నూలులో జరిగిన ఫుట్‌బాల్ పోటీల్లో విజేతగా నిలిచారు. ఈ సందర్భంగా శనివారం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో హెచ్‌ఎంతో పాటు పాఠశాల సిబ్బంది క్రీడాకారులను అభినందించారు. చదువుతోపాటు క్రీడలపై విద్యార్థులు దృష్టి సారించాలని హెచ్‌ఎం సూచించారు. కార్యక్రమంలో పీడీ పాల్ విజయ్ కుమార్, ఉపాధ్యాయులు మార్తమ్మ, బొజ్జన్న, సాలన్న, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం

డోన్ టౌన్ : అరుదైన ఓ నెగిటివ్ రక్తాన్ని ద్రోణాచలం సేవా సమితి సభ్యుడు టైలర్ రఫీ ఐదవసారి రక్త దానం చేశాడు. కర్నూలు పెంచికలపాడు క్యాన్సర్ ఆసుపత్రిలో యువకుడు జిబ్రాన్ బాషాకు రక్తం అవసరమని తెలుసుకున్న రఫీ అక్కడికి వెళ్లి రక్త దానం చేశాడు. సేవా సమితి సభ్యులు రఫీని అభినందించారు.